# ప్రేమకు శాపం!

మరిడయ్య డోలు వాయిద్యం వాడవాడ విని పించింది. వీధిలో ఆడుకుంటున్న పిల్లలు మరిడయ్యని వెంబడించారు. ఇండ్లలోని ఆడ పడుచులు వాకిటిముందుకు వచ్చి నిల్చారు. దూరాన పనుల్లో వున్నవారి చెవులన్నీ మరి డయ్యా తప్పెట ననుసరించి పోతున్నట్లుగా ఆ వైపుకే మనస్సు లగ్నంచేసి, అతను పుర జనులకు చెప్పేది వింటానికి చెవులు రిక్కించి వుంచారు.

తప్పెట దబదబ మోగించి 'ఓహో....' అని అరిచాడు. "ముత్యాలమ్మ జాతర శుక్ర వారం జరపడానికి ఊరిపెద్దలు నిశ్చయించారు. కాన తామెల్లరు అమ్మవారి పూజకు రెడీగాం డొహో.... ఈసారి జాతరకర్చు అచ్చన్న పాలెం పూర్ణమ్మగారిదహో....'' అని ముత్యాల పల్లెలో చెప్పిన, మరిడయ్య డప్‌కుడప్‌కు, మరోగ్రామం వైపుకు వెళ్ళింది.

పిల్లలు వెళ్ళగలిగినంతదూరం వెళ్ళి తిరుగు ముఖం పట్టారు. వారి ముఖాలు ఆనందంగా వున్నాయి.

ముత్యాలమ్మ జాతర మరెన్నో రోజులు లేదు. ఆ ఊరేకాదు, చుట్టుప్రక్క గ్రామాలన్నీ కలసి జరుపుకొనే పండుగ.

పేటనుంచి అంగళ్లొస్తాయి. 'వూర్లో ఆ సందడి రోజూ వుంటే బాగుణ్ణు' అనుకుం టారు పిల్లలు.

పాటక స్త్రీలు బుట్టలు పట్టుకొని బయలు దేరారు. "ఇల్లు అలుకుతాం'' అని అరుస్తూ.

చేతినిండా మరో పనుల్లోవున్న పెద్ద ఇళ్ళ వారు వారిని పిలిచి ఇండ్లు అలికించుకుంటారు.

ముత్యాలవాడనుంచి వచ్చిన దండోరా విన్న దేవయ్య పందిరవేస్తున్నవాడల్లా వీధి లోకి వచ్చి బాణాకర్ర తిప్పాడు, ఆనందం పట్టలేక.

పందిరిపైనున్న జతగాడు గోపయ్య పక పక నవ్వి—

"దేవయ్యా! కాస్త తమాయించు. ఆ రోజుకి ఎంతశక్తివుంటే అంత మంచిది!'' అని అరచాడు.

తాటాకు-పురికొస అందిస్తున్న పనివాళ్ళు నవ్వారు. "పెళ్ళయినాక దేవయ్య కంటికి అగుపిస్తాడా'' అని ఒకడు అన్నాడు.

"దేవయ్య పెళ్ళి జాతరరోజే! అందుకే ఆ సంబరం'' అని మరో అతను అందుకు న్నాడు.

చేతిలో కర్ర భూమిలో గుచ్చి—ఛాతి నిండుగా గాలి పీల్చి వుబ్బించి తూర్పువైపుకు చూశాడు దేవయ్య.

దూరాన చెట్ల గుంపు కనుపించింది, అక్కడో గ్రామం వున్న గుర్తుగా. ఆ గ్రామం లోనే వుంది ముత్యాలమ్మ కాదు—సోమిదేవి కూడ వుంది. పెళ్ళంటే గుండెల్లో ఎలాగో వుంది. సొందేవికి కూడ అలాగే వుంటుందా! ఇక సొందేవి తన వూర్లో - తన యింట్లోనే వుంటుంది.

నిద్రనుంచి లేచినా—పొలంకెళ్ళి వచ్చినా ఇంట్లో సొందేవి కనుపిస్తుంది. ఇక ఆ చెట్ల కేసి—ఆ చెట్లలో వుండే ఇళ్ల కేసి చూడక్కర లేదు. అనుకుంటేనే మనస్సుకు ఆనందంగా వుంది.

'ఆహా! ఆ శుక్రవారం యీరోజే కాకూడదూ!.......' అని దేవయ్య అనుకుం టుంటే—

"ఓ! దేవయ్యా! సొందేవి కనుపిస్తుందా! అదీ ఎక్కడా!'' నొసటికి చేతులు ఆనిచ్చి చూస్తూ—"కనపడలేదుగాని రావయ్యా - పని అలబడిపోయింది'' నవ్వుతూ తిరిగివస్తున్న దేవయ్యతో—

"రంగుకాయితాలు కట్టవా!'' అన్నాడు గోపయ్య.

"దేవయ్యా! మరుపెళ్ళిరోజు ఏం ఆడి స్తావు! డ్యాన్సులుపెట్టిస్తావా లేక హరికథనా'' నివాడు ఆశగా అడిగాడు.

"దేవయ్యా! జన్మకొసారి వచ్చేపెళ్ళి జాం జాం అని రెండ్రోజులు వరుసగ రికార్డులు వేయించు.'' స్నేహితుడు గోపయ్య అడిగాడు.

అన్నిటికి 'ఊ' కొడుతూనే వున్నాడు దేవయ్య!

పైన ఆకులు పరుస్తున్న జతగాడు గోపయ్యకి—దేవయ్యకి పెళ్ళంటే తన పెళ్ళి లాగ సంబరపడిపోతున్నా—మనసులో ఏదో వెలితి చెప్పరాని ఆవేదన. చిన్ననాటి సహవాస గాడు దూరమైపోతున్న భావన.

చెల్లి లచ్చిమిదేవికి ఇచ్చి, దేవయ్యని స్వంత బంధువుగా చేసుకోవాలనుకున్నాడు. దేవయ్య పక్కన నిల్చుంటే పులంత బలం వున్నట్టే.

రోజులు మారినా—నాగరికత వచ్చినా—స్వతంత్రమున్నా — బలంవున్నవాడిదే పై చెయ్యి. శరీరబలమైనా వుండాలి—లేదా ధన మైనా వుండాలి. ఆ రెండూ లేనివాడు వూరి కుక్కతో సమానం. న్యాయం—ధర్మం మని షిని అంటిపెట్టుకొని వుండవు. ఉంటే ఇన్ని పార్టీలు-కోర్టులు వుండకపోను.

ఆ రోజు గోపయ్య పొలానికి నీళ్ళు పట్టు కునేవంతు. కోడి కూయకముందే లేచి- ముసుకుపెట్టి పడుకున్న దేవయ్యని తట్టి—"నే పోతున్నా'' అని చెప్పి వెళ్ళాడు పొలానికి.

అలా వెళ్ళినవాడు పొద్దు ఎక్కకముందే తిరిగివచ్చి దిగాలుపడి కూర్చున్నాడు. గూటం కర్రని చెక్కుతున్న దేవయ్య ఆశ్చర్యంగా— "ఏరా! గోపయ్యా! నీరు పెట్టటం అయిపో యిందా'' అన్నాడు.

"ఛా! నాయాళ్లు, చెప్పేదొకటి చేసే దొకటి. చంద్రయ్య పాలేరు వచ్చి అడ్డు తగి లేడు. మునసబు అక్కడే వున్నాడు.'' చంద్రయ్య ఆ వూరి పెద్దకాపు. వారిని ఎది రించటం వంటికి మంచిది కాదనుకొని వచ్చే శాడు గోపయ్య.

చెక్కుతున్న కర్రను - కత్తిని వదిలేసి లోనికి వెళ్లిన దేవయ్య బరిసె పట్టుకొని వచ్చాడు. గోడవారగ వున్న బాణాకర్రను గోపయ్య మీదికి విసిరి—"పదరా!'' అన్నాడు ముందుకు అడుగువేస్తూ.

"దేవయ్యా! పోనీలే! వాళ్ళపాపం వాళ్ళది. నీళ్ళకేం తక్కువలేదు. కాలువ నిండుగ వున్నాయి. రేపు కాకపోతే ఎల్లుండి. పట్టుకో వచ్చు తొందరలేదుగా.''

ముందుకు పెద్దపెద్ద అంగలతో వెళ్తున్న దేవయ్య అన్నాడు— "ఈ ఏడు వున్నాయి. వచ్చే ఏడు వుంటాయన్న నమ్మకం ఏది! ఎప్పటి యవ్వారం అప్పుడే తేల్చుకుంటేనే మంచిది.''

చిట్టారెడ్డి సూర్యకుమారి

దేవయ్య పులిలా గట్టుప్రక్కన వీః ప
న్నాడు. గోపయ్య గట్టుతీపి తన పొలం: కి
పీళ్ళు మళ్లించాడు. ఆరోజే అనుకున్నా ప

గోపయ్య దేవయ్యని బావమరిదిగా చేసుకోవా
లని.

ఆ రాత్రి అమ్మతో లచ్చిమిదేవి పెళ్ళిసంగతి
కదిలించాడు.

''పెళ్ళి నీకా-దానికా-తొందర. చెల్లెమ్మకి చేసి, ఆ వెంటనే నీవు చేసుకుందామనేనా'' అమ్మ నవ్వుతూ అని—''చెల్లి పెళ్లి. నీ ఇష్టమే గాని - నీ జతగాడు దేవయ్యకి ఇచ్చుకోరాదూ'' తన మనస్సులో మాటే అమ్మ అనగానే సంతోషమైంది.

లచ్చిమి ఇంకా ఈరేడలేదు. ఎదిగినాక ఆ సమయంలో అడగవచ్చు అని అనుకున్నాడు.

ఇంతలో జాతరలో సోందేవిని చూసి సినిమాలోలాగ ప్రేమించాడు. సోందేవిమీద వాడికున్న మనస్సుచూసి లచ్చిమిదేవిని చేసుకోమని అడగలేకపోయాడు. ప్రాప్తం ఎంత వరకో అంతే! అని సరిపెట్టుకున్నాడు.


పందిరిపై గోపయ్యపై ఆలోచనల్లో వుంటే-క్రింద దేవయ్య సోందేవిని తలుచుకున్నాడు.

ఆ యేడు జాతర మహసంబరంగ జరిగింది. సర్కసు ఆ సమయంలో వుండింది. ఎగ్జిబిషన్ అంగళ్లు పట్నంనుంచి వచ్చాయి. ఆ వూపులో ఆవూరి రెడ్డి గంగులప్ప రికార్డు డ్యాన్సులు చేసే అమ్మాయిలను పిలిపించాడు. ఆ ఏడు జాతర ఖర్చు ఆయనదే.

రెండెడ్ల బండిమీద తొడలవరకు కుచ్చుల గౌను వేసుకున్న ఒక పిల్ల అచ్చం సినిమాలో కులికినట్లే నడుం - రొమ్ములు వూపేస్తుంటే నోళ్ళు విల్లబెట్టి చూశారు జనం. రెండెడ్ల బండ్లు మెల్లిగా సాగిపోతుంటే జనంకూడా చీమలబారులా బండ్లను వెంబడించారు. ఆ సమయంలో తన వెనుకనుంచి ''ఓలమ్మో! కాలు తొక్కేశావు!'' అంటూ ముందుకు వో తోపు తోసిందో పిల్ల. ఏమరుపాటు నున్న దేవయ్య ముందుకు తూలి పడబోయి విల దొక్కుకుని కోపంగ తోసినవైపుకు చూశాడు. బాణా కర్రతో ఒక్క టివ్వాలన్నంత కోపంతో.



ఎర్రటిపిల్ల వంగి కాలును చూసుకుంటున్నది చూశాడు. చిన్నవేలు చిట్లి రక్తం




కారింది. ఆ రక్తాన్ని చూడగానే ఆ పిల్ల బెగిలిపోయి కన్నీరు కార్చేసింది. ఆ కన్నీళ్ళ ప్రవాహాన్ని చూసి దేవయ్య బెదిరిపోయి, జేబులో వున్న పసుపు పొట్లం విప్పి కాలి వేలి మీద పోసి - జేబు రుమాలు చించి కట్టుకట్టి "ఏడవమాక" అన్నాడు కందిపోయిన ఆపిల్ల ముఖం చూస్తూ.

కళ్ళకాటుక చెంపలమీదికి జారింది. ఆ కళ్ళు కోడెద్దు కళ్ళలా సొగసుగా వున్నాయి.ముక్కున బేసరివున్న ముక్కు పొట్టిగ వుంది. చెవులకి కమ్మలు - చేతులనిండుగా కొత్తగా వేయించుకున్న పూలగాజులు. కాళ్ళకి వెండికడియాలు. సన్నగదువ్వి బిగుతుగ వేసిన జడకు కుచ్చులు కట్టింది వూలుదారంతో. చెమ్కీ నైలెక్స్ జాకెట్టు లోపల లేసుబాడి కనుపిస్తుంది. వెంకటగిరి నూలుపైట బొడ్లో చెక్కింది. ఆ పిల్లని పరికించి చూస్తూ- "నొప్పి తగ్గిందా!" అన్నాడు.

తలూపింది. దేవయ్యకి ఇంకేం మాట్లాడాలో తోచలేదు. "ఈ జనంలో జడకుచ్చులు కోసేస్తారు" అన్నాడు.

"బంగారం కాదులే!" అంటూ కుంటు కుంటూ వెళ్ళి చెట్టుక్రింద నిలుచుంది.

అటుగా వచ్చిన మిఠాయి బండిలో పావలా పెట్టి లడ్డుకొని-"ఇందా" అన్నాడు దేవయ్య.

మిఠాయిపొట్లం ఇస్తున్న దేవయ్య వైపు అప్పుడు పరీక్షగా చూసింది.

"తీస్కో! ఏంటి చూస్తున్నావ్" అన్నాడు.

సిగ్గుపడుతున్నట్లు తల వంచుకుంది.

"ఏవూరు...." వివరాలు అడిగాడు.

"ఈవూరే!" అని, దగ్గర్లో వున్న పెంకుటిల్లు వైపు చూపింది.

పూరిల్లు పెంకుటిల్లు కలసిపోయినట్లున్న ఇల్లు చూశాడు.

"తీసుకో! నీ కాలు తొక్కేశానుగా."

"వద్దు."

చెయ్యి ముందుకు లాగి పొట్లం చేతిలో వుంచి వెళ్ళిపోయాడు.

తర్వాత ఆ సంవత్సరంలో చాలాసార్లు గవనానికి వచ్చింది. ఇంకా పెళ్లికి ఎదగలేదు. లచ్చిమిదేవి అంత వయస్సుంటుందని అంచనా వేశాడు.

మళ్ళీ జాతరకే ఆ వూరు వెళ్ళాడు.

ఆ యింటిముందుగా మెల్లిగా బండిని తోలాడు.

వాకిటముందు నిల్చుని వుంది సోమిదేవి.

దేవయ్యకొరకే చూస్తున్నట్టు—చూడగానే గుర్తుపట్టింది. మొగల్లో కూర్చున్న దేవయ్య-నవ్వుతూ చెర్నాకోల తిప్పి చక్రాలమీద ఆడించాడు.

తన వెనకాలే ఆ అమ్మాయి వస్తుందన్న నమ్మిక కలిగింది ఎందుకో.

గుడికి ప్రదక్షిణ చేసి మేకపోతును బలియిచ్చి మొండాన్ని బండికి వ్రేలాడదీసి సోమిదేవి కొరకు ఎదురుచూస్తూ నిలుచున్నాడు సోమిదేవి వచ్చింది. కొబ్బరికాయ కొంటుంటే దగ్గరకెళ్ళి నిల్చుని "బాగున్నావా" అని పలకరించాడు. తల వూపింది. తన బండిని గోపయ్యతో పంపించి—సోమిదేవికి కనిపించేలా అక్కడక్కడే తిరుగుతూ పీటలైనప్పుడల్లా మాట్లాడుతూ—ఎప్పటినుంచో పరిచయస్తుడిలా మెలిగాడు.

రాత్రి ఇంటిముఖం పట్టేటప్పటికి పన్నెండు గంటలైంది. సోందేవి ఏడాదిలో బాగా ఎదిగి వళ్ళు చేసింది అని అనుకొన్నాడు.

ముత్యాలపల్లెలో ఓ పిల్లని చూసినట్లు—మనసైనట్లు గోపయ్యతో-ఇంట్లో చెప్పించాడు. పెళ్ళి కుదిరింది.

స్నేహితులు పందిర వేయటం ముగించేటప్పటికి సూర్యుడు నెత్తిమీదకొచ్చాడు.

* * *

కాస్త బద్ధకం వున్నవాళ్ళు కూడా జాతర దగ్గరైందని కష్టమనిపించినా పని ఎక్కువగా చేసి ఆ రోజుకొరకు డబ్బు బద్రంచేయసాగారు. ముత్యాలమ్మపల్లె మరీ హడావిడిగా వుంది. పిల్లలు ఎర్రమట్టి - పేడ పోటీలపై తెచ్చి పోస్తున్నారు. స్కూలు మాష్టారు జమీర్ పిల్లలు. జాతరకి ఏ అంగడి పెడ్తామా అని అనుకుంటూ - అమ్మని చక్కెరపూరీలు చేసి ఇవ్వమన్నారు.

అమ్మవారి పేరుపడిన పొట్టేళ్ళు - కోళ్ళను మరీ శ్రద్ధగా మేపుతున్నారు.

పాలు అమ్మే రంగమ్మ బిడ్డలా సాకిన ఎనుముదూడకు నీళ్లుపోసి వేపాకుదండలు మెడకువేసి వూరేగింపుకు పంపింది.

ఆవూరి రెడ్డి గంగులప్ప-"కోటీ-అమ్మవారి పొట్టేళ్ళు యెలా వున్నాయ్" అని విచారించాడు తీరికగా పడకకుర్చీలో పడుకొని. చేతులు కట్టుకొని అతి వినయంగా నిల్చున్న కోటయ్య—

"ఏనుగుల్లాబలిసివున్నాయప్పా" అన్నాడు.

గంగులప్ప కాళ్ళు వూపుతూ "తోటకాడ బాగా శుభ్రంచేయించు. గచ్చులా వుండాలి. పట్నంనుంచి పెద్దపెద్ద ఆఫీసర్లు వస్తున్నారు. మాంసాహారం ఘుమఘుమలాడాలి. పులావ్ బియ్యం బాగుచేయించు-"అని హుకూం జారి చేశాడు.

ఆ వచ్చే ఆఫీసర్లతో ఈ రోజుకు వారితో అవసరం లేకపోవచ్చు కాని రేపటికో మాపటికో అవసరం రాకపోదు. ఇలా చీటికిమాటికి పిలిచి డిన్నర్లు ఇస్తే ఇది పెట్టుబడిఖర్చే కాని వృధాఖర్చుకాదు. ఇంట్లో ఆడంగులకి యీ రాజకీయాలు ఏమి తెలుసు! ఏదో ఖర్చు చేసేస్తున్నానని ముక్కుమూతులు విరుస్తున్నారు.

నిజమే, ప్రస్తుతానికి తామ మకు ంలేని మారాజు. అధికారం విస్తరింపచేసుకో ాలని ఎవ్వరికి వుండదు! ఈ భువిలో ధనకాం లేని వాడు ఎవ్వడు!

గంగులప్ప అధికారకాంక్షలో వున్న ్పుడు పాలేరు లచ్చన్న వచ్చారు.

"ఏరా" అన్నాడు కాలు వూపుతూ:

"కూలి డబ్బులు రెండ్రోజుల్ది ఇ ్యాలి" అని ప్రహరిగోడ చాటున నక్కి ిల్చు ి వారి వైపు చూస్తూ అన్నారు.

గంగులప్ప ఆలోచనలో పడ్డాడు.

"వెట్టివాళ్ళతో పొలం పండిస్తే ంతా లాభమేకదా! వాయాళ్ళు ఆ కూలిడబ్బుల తాగి తగలేస్తారు. డబ్బు విలువ తెలిస్తేకదా! ఇప్పు డీ పండగవేళ వోట్లు లెక్కించి ఇవ్వ ంటే ప్రాణం వప్పటంలేదు.

"కూలికి వేళాపాళాలేదా! దీపాలుపె ారు. అయినా లచ్చా! ఇప్పుడిస్తే తాగి తగలే ్తారు. జాతర ముందురోజు అంతా లెక్ కట్టి ఇచ్చేయ్ ఆ రోజుకు అప్పులేకుండ. ండుగ జరుపుకుంటారు. ఏమంటావ్?"


అయ్య చెప్పింది బాగానే వుంది. క ్పులు కాలుతున్నా రేపు కలిగే ఆనందాన్ని లుచు కుంటూ వెళ్ళారు.

వెళ్తూ "ఓలప్పా! రేపు కరణంగ ంటికి బయలెళ్ళాలి. సోమమ్మ పెళ్ళికదా — ందు కుందాం" అని చెప్పుకుని వారివారి గ ిసెల వైపుకు వెళ్ళారు.

గంగులప్ప "వదిలింది పీడ" అ ్టుగా మరీ గబగబ మోకాళ్ళు వూపాడు.

రేపు జాతర యీరోజే ప్రారంభ ుంది. అంగళ్ళు వెలిశాయి. బండ్లమీద చ్చిన సెంకాయలు బాటప్రక్కన దింపుకుంట ్నారు. గాజాలవాళ్ళు - బొమ్మలవాళ్ళు వచ్చి చేరు కున్నారు. కొత్తగా దిగిన బిక్షగాళ్ళ గుంపు లుగా మదాకవళంకి వెళ్ళారు. చుట్టు క్కల గ్రామాలలోని డప్పులన్నీ ముత్యాలమ్మ గుడికి చేరుకున్నాయి. అర్ధరాత్రి మ్రోగి ానాన్ని వులిక్కపడజేశాయి.

ఆ రాత్రి దేవయ్యకి కునుకు ్టలేదు. బండిని-ఎడ్లను కడిగాడు. ఏడ్ల కొ ్ములకి ఇత్తడి తొడుగులు వేశాడు. ముఖ ్ పట్టె కట్టాడు. పసుపుకుంకుమలు పూసి పూజ చేశాడు. బండికి - అరటి తోరణాలు ట్టి వేప




మండలుతో కప్పాడు. చక్రాలకి రంగు కాయి తాలు అంటించి-పెళ్ళి ముస్తాబులో బండిలో కూర్చున్నాడు. తోడిపెళ్ళికొడుకు గోపయ్య-మొగల్లో కూర్చుని ఎడ్లను హుషారు చేశాడు.

దేవయ్య తలితండ్రులు బంధుమిత్రులతో ముందురోజే పెళ్ళికూతురింట విడిది దిగారు.

గ్రామానికి వెలుపల వేచుకు కూర్చున్న ఆడపెళ్ళివారు ఎదురేగి వూరేగింపుతో పెళ్ళి పందిట్లోకి తెచ్చారు.

ముహూర్తం ముగిసింది. పెళ్ళికూతురు పెళ్ళికొడుకు బండిలో ఎక్కారు. ఎండ తగుల కుండ గొడుగు పట్టారు. డప్పులు మోగాయి. బండి అమ్మవారి గుడికి బయలుదేరింది.

బాగా తాగిన డప్పులవాళ్లు పొద్దు యెక్కే కొలది నిషా యెక్కి ఆవేశంగ-అలుపులేకుండ పూనకం పూనినట్లు తప్పెటలు వాయిస్తుంటే కఱ్ఱలు పట్టుకుని బండికి ముందుగా నడుస్తున్న వారిలోన్నుంచి గోపయ్య ముందుకువచ్చి బండి ఆపి తప్పెటవాళ్ళ మధ్యకు వెళ్ళి - డప్పుల కనుగుణంగా అడుగులువేస్తూ — పైపంచ చేతుల్లో ఆడిస్తూ—చేతులు తిప్పుతూ ఆనం దంతో అరుస్తూ అలుపు పుట్టేంతవరకు ఆడాడు. బండి చివరలో ఎగిరికూర్చుని కొత్త దంపతులను చూసి నవ్వాడు.

సోమిదేవి సిగ్గుగా తలవంచి కూర్చుంది.

గుడి సమీపిస్తుండగా దేవయ్య బండిలో నుంచి ఎగిరి దూకి ఎద్దుల ముందుకు వచ్చి కాడి పట్టుకొని - లయబద్ధంగా వెనక్కి ఎగురుతూ జరుగుతూ బండిని నడిపించాడు. సోమిదేవి ఆ కాసేపు సిగ్గును మరచి తలెత్తి చూసి నవ్వింది.

పెళ్ళికూతురు నవ్వింది-చుట్టుప్రక్కలవాళ్లు నవ్వారు. ఆ నవ్వుని కని దేవయ్య పులిలా ఆడాడు. అంతా ఆనందంగా దేవుని దర్శించి తిరిగి వచ్చారు.

వారి ఆనందంలో గ్రామంలోని విషయాలు పట్టించుకోనేలేదు. పొట్టేళ్ళు-పసుపు-కుంకుమ మాలలతో హుషారుగా బండ్ల వెంట నడిచి వచ్చి రక్తాన్ని చిమ్మి విగతజీవులై బండ్లల్లో వెళ్ళిపోతున్నాయి. రంగమ్మ ఎనుము దూడ అంబా! అంబా! అరస్తూ పోతుంటే రంగమ్మ ఏడుస్తూ దాన్ని బలిపీఠానికి సాగనంపినది.


చుట్టుపక్కల పల్లెల జాతర బండ్లు వస్తున్నాయి-పోతున్నాయి. గంగులప్ప యింటి ముందు బండ్లు. బండిలో ఆడవాళ్ళు, అమ్మవారి గుడికి పోను తహ-తహలాడుతున్నారు. పొద్దు ఎక్కుతుంది. బండ్లు కదలటానికి ఎంకా అనుమతి కాలేదు.

గంగులప్ప యింట్లోకి-బయటికి తిరుగుతున్నాడు. బండివెనుక బండి వచ్చి లైను కట్టుతుంది. పట్టుమని పదిబండ్లు కూడ లేవు.

కోటయ్య పరుగులమీద వచ్చాడు—

"కూలివాడ-హరిజనవాడలో ఒక్క బండి లేదు. అవి ఎప్పుడో అమ్మవారి గుడికి వెళ్ళిపోయాయి" అని చెప్పాడు.

గంగులప్పకి తలకొట్టేసినంత పనైంది. ఆ వాడలో ముందు తనబండి నడవాలి. వెనుకనే ఇతర బండ్లు నడిచేవి. ఏ వూరేగింపు




అయినా ముందు తన వాకిట నిలవవలసిందే. ఏనాటినుంచో ఆనవాయితీగా వస్తున్న ఆచారం ఇది. అంతటి గౌరవానికి యీనాడు భంగం కలిగింది. ఆ కలిగించింది సాటివారుకాదు-వూరి పెద్దలు కాదు. కూలిజనం. తన మోచేతి నీళ్ళు త్రాగి జీవిస్తున్న జనం. తెంపిన యీ ఆచారం మరి నిలుస్తుందా! ఇక ఆ పరపతి వుంటుందా!

గంగులప్ప చిందులుతొక్కలేదు. మనస్సు తొక్కుతుంటే పైకి నిదానంగా ఏమి చేతకాని వాడిలా వుండి - బండిని కదిలించమన్నట్టుగా చెయ్యి వూపాడు.

హరిజనవాడ కూలివాడ బండ్లు మొక్కులు చెల్లించుకుని తిరిగివస్తూ గంగులప్ప బండ్లకి ఎదురుతగిలాయి. ఊరి రెడ్డిని చూసేమూడనట్టు వెళ్ళిపోయారు.

వెట్టిచాకిరి చేయించుకునే రోజులు నశించాయి. ఎదుటివాడి డబ్బు-డాబు చూసి తలలు వంచుకునే రోజులు పోయాయి. 'అన్నిరోజుల చేతికష్టం ముదనష్టపోడికి దారపోశాం' అంటూ మెటికలు విరిచారు. ఏ జాతరకొరకు వొళ్ళు విరిచి పనిచేశారో ఆ కష్టం వారికి దక్కనే లేదు. ఇదో అదో అంటూ - అందనీయలేదు గంగులప్ప. ఆ రాత్రి యింట్లో వుండి లేడని చెప్పించాడు. ఎండిన ప్రేవులు భగ్గుమని మండాయి. వారి దృష్టిలో అతను విలువను కోల్పోయాడు.

''గొంతులు కోసేరకం-నక్కజిత్తులు-అని బిరుదులు యిస్తే'' ఎవ్వడికి పెద్ద-బోడి పెద్ద - వ రెక్కల కష్టం మనది. వెట్టిచాకిరి కాదు క -వెట్టి గౌరవం కూడ యివ్వకూడదనుకు న్నా రు.

పోగొట్టుకున్న విలువ ఏంటో తెలిపి వచ్చి గు డె గుబగుబలాడింది గంగులప్పకి. వారిమీద ప్ర కారవాంఛ తలెత్తింది. ఎలాగైనా వారిని తిరి కాళ్ళదగ్గరికి రప్పించుకోవాలనుకున్నాడు.

గుడిదగ్గరనుంచి తిరిగివచ్చి— ''ఆ రాత్రి తొ ్మదిగంటలకి అమ్మవారిగుడిదగ్గర కథా కా క్షేపం - డాన్సులు - డ్రామాలు తెల్లవార్లు వుం ాయని'' తప్పెట వేయించాడు.

లుచబడుతున్న గుడి ప్రాంగణం పొద్దు ఎకే కొలది జనంతో నిండిపోసాగింది.

రాత్రి ఇంటికి చేరుకుంటానన్న గోపయ్య భో ం చేసి మెల్లిగా గుడివైపుకు వెళ్ళాడు.

ందిరి మంచం బూరుగు పరుపు వేసి శోభ పు గదిని అలంకరించారు.

ెలో పొద్దు గడవనంటుంది. సోందేవిని గది కి పంపేవేళకి తిరిగి రావచ్చని పైపంచ పైన వేసుకొని పన్నీరు జల్లుకొని - బయటికి వచ్చా డు దేవయ్య.

డివైపునుంచి రికార్డుపాటలు - వాటితో పాట ఈలలు వినవస్తున్నాయి.

స్త్రీపిల్లల డాన్సులు వున్నాయి. గొడవలు జరగ ండ, మరికాస్త బందోబస్తు జాగ్రత్తగా వుం ని మరికొంత పోలీసు దళం అదనంగ దిగిం

కలు పట్టుకొన్న పోలీసులు దర్జాగ తిరుగ న్నారు. జనం ఇంకా చాపలు-గోనె పట్టలు పట్టుకొని వస్తూనే వున్నారు.

నిలుచున్నవాళ్ళని కూర్చోమంటూ అదలిస్తున్నారు పోలీసులు. పోలీసుల మీదకు రాళ్ళు వచ్చి పడ్డాయి. చిన్నవి, చితకరాళ్ళు కాదు పరసమాడుతున్నారనుకోటానికి. బంతుల్లాంటి గులకరాళ్ళు వచ్చాయి. ఒకరిద్దరు తలలు పట్టుకు కూర్చున్నారు. తక్కినవాళ్ళు రాళ్ళు వస్తున్న వైపుకి పరుగుపెట్టి అందినవాడి మీదల్లా లాఠీలు ఝళిపించారు. జనం మీదపడి పోలీసు చేతుల్లోని లాఠీలు గుంజేశారు.

అరుపులు, పెడబొబ్బలు-ఏడ్పులు-విజిల్సు-జనం అంతా లేచారు. గోదారి పొంగినట్లు యెక్కడ చూసినా జనం పోలీసులను కొట్టారు-అనగానే నిముషాల్లో పోలీసుదళం వచ్చేసి జనానికి ఆవైపు నిలుచున్నారు.

'పోలీసులను వదలమని' అరుస్తున్నారు. జనం అంతా పోలీసులకు దూరంగ ఆవైపుకు మళ్ళారు. వారి చేతుల్లో తుపాకులను చూసి భయపడ్డారు. అలా మళ్లిన జనం అరుపు కేకలతో తిరిగి పోలీసువాళ్ళమీదకు వచ్చారు. ఆ జనం మధ్యలోంచి, రాళ్లు - ఇటుకలు - సోడా బుడ్లు పోలీసువాళ్లపైన మేఘం చిట్లినట్లు వర్షించాయి. బిత్తరపోయిన పోలీసులు వెనక్కి తగ్గారు. వారిని కవ్విస్తూ ఈలలు - పైకెగసిన కెరటం విరిగిపడుతున్నట్లు ముందు జనం. ఆ జనం మధ్య ఇరుక్కుపోయిన పోలీసులు ప్రాణాలతో వున్నారన్న నమ్మకం పోయింది. పిచ్చి ఆవేశం వారికి కలిగింది. తప్ప తాగి వున్న వారికి-వారేంచేస్తున్నారో వారికే తెలియనట్లుంది. వారిని అదుపులో పెట్టాలంటే ఒక్కటే మార్గం-కాల్పులు జరపాలి. 'ఫైర్' అంటూ తుపాకులు గాలిలో పేల్చారు. లాభం లేదు. జనం తోసుకుంటూ ముందుకు వస్తున్నారు. మరలా రాళ్ళు పడ్డాయి - కవ్వింపుగా కాలు దువ్వుతున్నట్లు ప్రాణరక్షణకు అన్నట్లుగా గురిపెట్టని తుపాకులు ప్రేలాయి. అహం కారాలు-రక్తం చిమ్మింది. ప్రాణభీతితో ఎక్కడివారు అక్కడ చెల్లాచెదరైపోయారు. అప్పటికే గురిపెట్టని తుపాకి గుండ్లు ఎందరినో చీల్చుకుంటూ పోయాయి.

ఎక్కడో జనానికి దూరంగా నిల్చున్న గోపయ్య నేలకొరిగాడు. లేవటానికి ప్రయత్నిస్తూ యెవరైనా సాయం చేస్తారేమో-కారిపోయే రక్తాన్ని ఆపుతారేమోనని ఆశగా-నలుదిక్కులా చూశాడు.

తనలాటి అర్ధాయుస్సుతో పుట్టిన అదృష్ట హీనులు, నేలమీద రక్తపుమడుగులో గిలగిలా తన్నుకుంటూ ప్రాణాలు విడుస్తున్నారు. శరీరమంతా రక్తమయం కాగా - ఎక్కడో వున్న ప్రాణం నిలుపుకొందామన్న తాపత్రయంతో దొగాడుతూ మృత్యువుకు దూరంగా పోతున్న పోరాటంలో వున్నారు మరికొందరు. ఆ దృశ్యం చూడగానే పైప్రాణాలు పోతున్న సమయంలో ఎదురుగా వున్న ఇంటిముందు మంచం పట్టుకొని లోనికి వెళ్తున్న ప్రయత్నంలో గుండుదెబ్బ తిన్న ఆ ఇంటి యజమాని మంచానికి ఆనుకొని ప్రాణాలు విడిచి పెట్టాడు.

తన కిది చివరిదశ - మరింకెంతో సేపో ప్రాణాలు నిలవవని గోపయ్య తెలుసుకున్నాడు. తను చేయకుండ మిగిల్చిన పని ఒక్కటే. అది లచ్చిమిదేవి పెళ్ళి. చెల్లి పెళ్ళి దేవయ్య తప్పక జరిపిస్తాడు. ఆ నమ్మకంతోటే— తన జతగాడు నూరేళ్లు బ్రతకాలి అనుకొంటూ - దీవిస్తూ - కన్నులు మూసుకు పడుతుండగా రెప్పలు విప్పుకుంటూ చివరిసారిగ దేవయ్య అత్తగారింటివైపు తలెత్తి చూశాడు. ఆ ఇంటిముందు వెలుగుతున్న పెట్రోమాక్సు లైటు కాంతిలో బాగా పరిచయమున్న ఆకారుడు గుండెలమీద చేతులుంచుకొని తూలుతూ పోతున్నాడు. ఆ దృశ్యం చూసిన గోపయ్య ప్రాణం కన్నుల్లోనుంచి పోయింది. దేవయ్యా! అన్నట్టుగా అతని పెదాలు విచ్చుకున్నాయి.

చేతుల్తో గుండెను అదిమిపట్టిన దేవయ్య మరో అడుగు వేయలేననుకున్నాడు. ఆ సమయంలో తనను క్రింద పడిపోకుండ పట్టుకున్న వారెవ్వరో తెలియదు. తల్లి ఎంతగ గుండెలు బాదుకొని రోదిస్తున్నదో వినలేదు. కాని చివరి క్షణం సోమిదేవి ఒళ్లోవున్నది మాత్రంగుర్తు.

* * *

ఎన్నడూ లేనిది యిలా యెందుకు జరిగింది. ముత్యాలమ్మ మనిషి రక్తాన్ని ఎందుకు కోరింది! తప్పు ఏం జరిగిపోనుదో! అని మూఢ ప్రజ హడలిపోతున్నారు.

అపచారం జరిగింది గ్రామదేవత ముత్యాలమ్మకి కాదు. పరపతి పోగొట్టుకున్న గ్రామ పెద్ద కుతంత్రమని ఏకొద్దిమందికో తెలుసు. గంగులప్ప అధికారవాంఛ-ఎందరో అమాయకుల్ని బలిగొన్నది.

డబ్బుతిన్న గూండాలు— మధుమాంసాలు సేవించి మనోల్లాసం కొరకు వచ్చిన పాటక జనంలో కలిసిపోయి-పోలీసులమీద దెబ్బతీసి ఆ చేసింది ఆ జనులే అన్నంత చాకచక్యంతో ఆ మారణకాండకు పుసిగొల్పారు.

అలా జరిపించిన వాళ్ళకి ఆ తుపాకి దెబ్బలనుంచి ఎప్పుడు ఎలా తప్పించుకోవచ్చో బాగా తెలుసు. ఇది జరిపించిన గంగులప్ప గ్రామానికి దూరంగ తోటలో పెద్దవాళ్ళతో విందులో వినోదిస్తున్నాడు. అతిథుల-దేవుళ్ల అన్నంత భక్తితో ఆదరణ చూపుతున్నాడు.

శవాలన్ని పోస్టుమార్టమ్‌కి వచ్చాయి. ఆస్పత్రిలో కొనవూపిరితో తీసుకురాబడిన శవాన్ని పరీక్షిస్తున్న డాక్టరు అమితాశ్చర్యానికి గురైనాడు. గుండుదెబ్బకి గుండె చిట్లిపోయింది. అలాటివాడి ప్రాణం అప్పటికప్పుడు అనంత విశ్వంలో కలసిపోవలసింది. కాని....ఇంటి వరకు యెలా నడిచిరాగలిగాడు? ఆ ప్రశ్నకి ఏ సైన్సు జవాబు చెప్పలేదని తెలుసు. బ్రతుకు మీద ఆశ-భార్యమీద వున్న మమకారం - ఆ ప్రేమ బలంతోనే అంత మనోశక్తి పొందగలిగాడు. అంతటి ప్రేమకి 'శాపం' వుందని-యెందరికి తెలుసు! భారంగ నిట్టూర్చి అతను పరీక్షించిన దేవయ్య శరీరంపై ముసుగు కప్పాడు.


## అన్ని రకముల బ్లాకులకు

### శ్రీ లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్

మ్యూజియం రోడ్, గవర్నరు పేట, విజయవాడ-2.

Phone: 77869